క్లుప్తంగా

జబ్బార్ మృతి పార్టీకి తీరని లోటు



ములుగు రూరల్: మండలంలోని జగ్గన్నపేట గ్రామానికి చెందిన జబ్బార్(కొట్టెం వెంకటనారాయణ) మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క అన్నారు. ఈ మేరకు తన వ్యక్తిగత సహాయకుడిగా పని చేసి మృతిచెందిన జబ్బా ర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జబ్బార్ కుటుంబానికి ఎళ్లవేళల అండగా ఉండి ఆదుకుంటానని అన్నారు. ఆమె వెంట నాయకులు గొల్లపల్లి రాజేందర్, బానోత్ రవిచందర్, చాంద్‌పాషా, ఇమ్మడి రాజు, భిక్షపతి, అహ్మద్‌పాషా, మావురపు తిరుపతిరెడ్డి, శ్యాం, బండి శ్రీను తదితరులు ఉన్నారు.

మద్యం మత్తులో యువకుడి ఆత్మహత్య



శ్రీనివాస్‌రెడ్డి (ఫైల్)

ములుగు రూరల్: మద్యం మత్తులో లైజాల్ తాగి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని జంగాలపల్లిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 2014లో పల్లకి శ్రీనివాస్‌రెడ్డి(37)కి హైదరాబాద్‌లో జంగాలపల్లి గ్రామానికి చెందిన అరుణ పరిచయమైంది. ఇద్దరు ప్రేమించుకొని కులాంతర వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు ఆడపిల్లు జన్మించారు. కాగా, కొంత కాలంగా శ్రీనివాస్‌రెడ్డి మద్యానికి బానిసై కుటుంబ బాధ్యతలు పట్టించుకోపోగా ఇంట్లో భార్య, పిల్లలను నిత్యం వేధించేవాడు. అరుణ ములుగు ప్రభుత్వ ఆస్పత్రిలో సిబ్బందిగా పని చేస్తూ కుటుంబం వెల్లదీస్తుంది. ఇంటి అవసరాల నిమిత్తం కొనుగోలు చేసిన లైజాల్‌ను గురువారం రాత్రి శ్రీనివాస్‌రెడ్డి మద్యం మత్తులో తాగగా గమనించిన కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. మృతుడి భార్య అరుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఫిట్స్‌తో గుర్తు తెలియని వ్యక్తి మృతి



మృతి చెందిన వ్యక్తి (ఫైల్)

ఎస్ఎస్‌తాడ్వాయి: ఫిట్స్‌తో గుర్తు తెలియని వ్యక్తి మేడారంలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మృతి చెందిన వ్యక్తి మేడారంలో మూడు నెలల నుంచి ఉంటూ భిక్షాటన చేస్తూ జీవనం సాగించేవాడన్నారు. మేడారంలో బొడ్రాయి సమీపంలో గురువారం ఫిట్స్ వచ్చి రోడ్డుపై పడిపోయినట్లు తెలిపారు. గ్రామస్తులు గమనించి వాట్సాప్ గ్రూపులో మెసేజ్ చేయడంతో పోలీసులు స్పందించి ప్రైవేటు వాహనంలో చికిత్స కోసం తాడ్వాయి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా వైద్యాధికారి చిరంజీవి పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. శుక్రవారం పంచాయతీ కార్యదర్శి సతీష్ నుంచి దరఖాస్తు తీసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి..

టేకుమట్ల : చేపల వేటకు వెళ్లిన ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన జయశంకర్‌భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెంకట్రావుపల్లి(బి)లో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కుక్కల సాంబయ్య (58) గ్రామ శివారులోని చలివాగులో గురువారం సాయంత్రం చేపల వేటకు వెళ్లగా ప్రమాదవశాత్తు గుంతలో పడి మృతి చెందినట్లు తెలిపారు. కాగా సాంబయ్య మృతదేహాన్ని అదే గ్రామానికి చెందిన కాసాని సంతోష్ చూసి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం ఇచ్చాడు. శుక్రవారం మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు.

చెట్లకు రక్షణేది?



చెట్టును నరుకుతున్న వ్యక్తి

టేకుమట్ల: చెట్లను రక్షించాల్సిన ప్రజలే ప్రభుత్వం నాటించిన చెట్లను నరుకుతూ ఇష్టారీతిన వ్యవహిస్తున్నారు. టేకుమట్ల–ఆశిరెడ్డిపల్లి ప్రధాన రోడ్డులో గతంలో అవెన్యూ ప్లాంటేషన్‌లో నాటిన చెట్టును శుక్రవారం పట్ట పగలే ఒక వ్యక్తి మేకల మేత కోసం నరుకుతుండగా అటుగా వెళ్తున్న రామకిష్టాపూర్(వి) గ్రామానికి చెందిన నరేష్ అనే వ్యక్తి అడ్డుకుని పంచాయతీ కార్యదర్శి సాంబశివుడుకి సమాచారం అందించాడు. దాంతో పంచాయతీ కార్యదర్శి అక్కడకు చేరుకునేలోపు సదరు వ్యక్తి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. చెట్టును నరికిన వ్యక్తితో నేడు(శనివారం) ఐదు చెట్లను నాటించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి సాంబశివుడు తెలిపారు.

దోమల నిర్మూలన అందరి బాధ్యత



ఏటూరునాగారం: పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి ప్రణీత్‌కుమార్

వాజేడు: సీజనల్ వ్యాధులను రాకుండా దోమలను నివారించాల్సిన బాధ్యత అందరిదని పల్లె దవఖాన వైద్యాధికారిని గ్యానస అన్నారు. మండల పరిధిలోని బొమ్మనపల్లి, కొత్తూరు గ్రామాల్లో వైద్య శిబిరాలను శుక్రవారం నిర్వహించారు. దోమల నివారణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మూలంగా దోమలను ఎక్కువ శాతం నివారించవచ్చన్నారు. దోమల లార్వా పెరుగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సూచించారు. నిల్వ నీరు ఉన్న గుంతల్లో లార్వా నివారణ మందును చల్లారు. వైద్య శిబిరం ఏర్పాటు చేసి రోగులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఇంటింటికీ తిరిగి జ్వరాలు ఎవరెవరికి ఉన్నది సర్వే చేశారు. కొందరి నుంచి రక్త నమూనాలను సేకరించారు. కొత్తూరు గ్రామంలో ఫ్రైడే, డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటిరెడ్డి, శ్రీనివాస రావు, లలిత కుమారి, కన్యాకుమారి, ఆశ వర్కర్లు ఉన్నారు.

కొండాయిలో వైద్యశిబిరం

ఏటూరునాగారం: మండలంలోని కొండాయి గ్రామంలో హెల్త్ క్యాంపు, జ్వర సర్వేలు చేపట్టినట్లు కొండాయి వైద్యాధికారి ప్రణీత్‌కుమార్ తెలిపారు. శుక్రవారం గ్రామంలో ఫ్రైడే డ్రైడే, జ్వరం బాధితులకు పరీక్షలు, వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 35మందికి పరీక్షలు చేసి మందులు అందజేసినట్లు వైద్యాధికారి తెలిపారు. ఇందులో నలుగురికి మలేరియా పరీక్షలు చేయగా నెగెటివ్ రిపోర్ట్ వచ్చిందన్నారు. వేడి వేడి ఆహారం తీసుకోవాలని, ఇంటి పరిసరాలు, వ్యక్తిగత పరిసరాలు శుభ్రంగా ఉండాలన్నారు. దోమతెరలు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ భాస్కర్‌రావు, ఆశ కార్యకర్తలు సునీత, లక్ష్మి పాల్గొన్నారు.

తిమ్మంపేటలో మాస్ ఫీవర్ సర్వే

మంగపేట: మండలంలోని తిమ్మంపేటలో మంగపేట పీహెచ్‌సీ వైద్యాధికారిని వైశాలి ఆధ్వర్యంలో మాస్ ఫీవర్ సర్వే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 32 మంది ఆశవర్కర్లు, 10 ఏఎన్ఎంలు, సూపర్‌వైజర్‌తో కలిసి టీములుగా ఏర్పడి గ్రామంలోని 600 ఇళ్లల్లో జ్వరపీడితుల సర్వే నిర్వహించి డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. పోస్టాఫీస్, వాటర్ ట్యాంక్ ఏరియాలో వైద్య శిబిరాన్ని నిర్వహించి జ్వర పీడితులకు రక్త పరీక్షలు నిర్వహించి మందులను పంపణీ చేశారు. అదే విధంగా బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు పాటించాల్సిన ఆరోగ్య జాగ్రతలు, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వర్షాకాలం ముగిసేంతవరకు ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, మంగపేట పీహెచ్‌సీ సిబ్బంది, సూపర్ వైజర్, ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్, ఆశవర్కర్లు పాల్గొన్నారు.



వాజేడులో..



మంగపేట: తిమ్మంపేటలో..



ఏటూరునాగారం: నిల్వ నీటిని పారబోస్తున్న వైద్య సిబ్బంది

ప్రతిభతోనే సమాజంలో గుర్తింపు



మగ్గం వర్క్‌ను పరిశీలిస్తున్న సీఐ, ఎస్సై

ఏటూరునాగారం: వ్యక్తిలో ఉన్న ప్రతిభతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని సీఐ అనుములు శ్రీనివాస్, ఎస్సై తాజొద్దీన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ఎస్‌బీఐ, స్వయం ఉపాధి ఆధ్వర్యంలో చేపట్టిన మగ్గం ఉచిత శిక్షణ శిబిరాన్ని సీఐ, ఎస్సైలు సందర్శించి వారితో మాట్లాడారు. మహిళలు వారికి వారుగా ఎదిగితేనే ఎంతో విలువ ఉంటుందన్నారు. ఒకరిపై ఆధారపడకుండా మనలో ఉన్న నైపుణ్యాన్ని మెరుగుపర్చుకొని అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం సభ్యులతో కలిసి మగ్గం వర్క్‌ను పరిశీలించారు. ఉచిత శిక్షణ తీసుకున్న సభ్యులు తయారు చేసిన వస్త్రాలను పోలీసులకు బహూకరించారు. అనంతరం సీఐ, ఎస్సైలను సన్మానించారు. సాయిబాబా ఆలయ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ మహిళల కోసం ఎంతో కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, బచ్చు సతీష్, నర్సింహాచారి, ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

బీమాను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న కోఆర్డినేటర్ అనిల్‌కుమార్

ఎస్ఎస్‌తాడ్వాయి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి బీమా ఇన్సూరెన్స్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కోఆర్డినేటర్ స్వప్న అన్నారు. సహసంక ఎస్‌జీఓ మండల కోఆర్డినేటర్ బండారి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని నర్సాపూర్(పీఏ)లో రైతు వేదికలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇన్సూరెన్స్, స్కిల్ డెవలప్మెంట్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి సురక్ష, జీవన్ జ్యోతి బీమా యోజన ఇన్సూరెన్స్‌లను చేసుకోవాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణపైన కుట్టు మిషన్, మగ్గం వర్క్స్, కంప్యూటర్ శిక్షణ కోసం సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ సర్పంచ్ మంకిడి నరసింహాస్వామి, సెర్ప్ సీసీ సుజాత, ఆర్‌బీఐ ప్రాజెక్ట్ మండల కోఆర్డినేటర్స్ భాస్కర్, అనూష, నర్సాపూర్ బీపీఎం శ్రీవాణి, చందు, మహిళలు పులి భాగ్య, శ్రీదేవి, వెంకటేష్ పాల్గొన్నారు.

చేనేత కార్మికులను ఆదుకోవాలి



మాట్లాడుతున్న సత్యనారాయణ

రేగొండ: చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని పద్మశాలీ సంఘం జిల్లా నాయకుడు భీమనాథుని సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని రేపాక గ్రామంలో మగ్గం నేస్తున్న చేనేత కార్మికులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం చేనేత కార్మికులు నేసిన బట్టలపై జీఎస్టీని రద్దు చేసి కార్మికుల పక్షాన ఉండాలని కోరారు. చేనేత కార్మికులకు చేనేత బంధు అమలు చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోరండ్ల సమ్మయ్య, వెంగల నర్సయ్య, బండి సతీష్, వెంగల కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ ఎరుకల అభివృద్ధికి కృషి



సమావేశంలో పాల్గొన్న సంఘం నాయకులు

కాళేశ్వరం: గ్రామాల్లో ఆదివాసీ ఎరుకల సంఘాలు ఏర్పాటు చేసి ఆదివాసీ ఎరుకల అభివృద్ధికి కృషి చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కేతిరి సుభాష్ తెలిపారు. శుక్రవారం కాళేశ్వరంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆదివాసీ ఎరుకల సంఘం ఉపాధ్యక్షుడిగా కాళేశ్వరానికి చెందిన దుగ్యాల రామును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అనంతరం సుభాష్ మాట్లాడుతూ.. ఆదివాసీ ఎరుకల కమిటీలను గ్రామ గ్రామాన వేసి ఎరుకల కులస్తులను అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని కోరారు. తమ ఎరుకల కులస్తులను అగ్రవర్ణాలు కులస్తులు ప్రతి గ్రామాన తొక్కాలని చూస్తున్నారు. సమావేశంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు దుగ్యాల బాపు, జిల్లా యూత్ అధ్యక్షుడు అంగిడి ప్రశాంత్, మహారాష్ట్ర గడిచిరోలి జిల్లా సిరొంచ మండల ఎరుకల సంఘం అధ్యక్షులు నగేష్, మహదేవ్‌పూర్ మండల అధ్యక్షుడు శ్రీరాముల పోషం, కోశాధికారి సుధాకర్, రవి, కేతిరి బాపూరావు, సుధాకర్, రాజమౌళి, బిక్షపతి, దేవర కొండా నాగరాజు ఉన్నారు.

గ్రామ అభివృద్ధిపై అవగాహన



మాట్లాడుతున్న టీం సభ్యులు

మహాముత్తారం: మండలంలోని ములుగుపల్లి గ్రామంలో శుక్రవారం నీతి అయోగ్ పిరమల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు గ్రామ అభివృద్ధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యా, ఆరోగ్యం, న్యూట్రీష్యన్, తాగునీరు, శానిటేషన్, తదితర విషయాలను ఎస్‌హెచ్‌జీ మహిళలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ అభివృద్ధి గురించి అందరు కలిసి పిరమల్ ఫౌండేషన్ టీం ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, సీసీ రాంబాబు ఉన్నారు.

చెక్కు అందజేత



మంత్రి సీతక్కకు చెక్కు అందజేస్తున్న కృష్ణబాబు

వెంకటాపురం(కె): కేరళ రాష్ట్రం వాయనాడ్ వరద బాధితులకు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.50 వేల విలువ గల చెక్కును పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కకు ఫౌండేషన్ అధ్యక్షుడు పీర్ల కృష్ణబాబు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్న వారికి సాయం చేయటం సంతోషకరం అన్నారు. వాయనాడ్ వరద బాధితులకు సాయం అందజేసిన కృష్ణబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాడుదాం..



మాట్లాడుతున్న ఎస్సై హరీశ్

వాజేడు: గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాటం చేద్దామని ఎస్సై రుద్రారపు హరీశ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం యాంటీ డ్రగ్స్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాల గురించి తెలిస్తే 87126 70120 నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా గోప్యంగా ఉంచుతామన్నారు. డ్రగ్స్ సమాచారం అందిస్తే నగదు బహుమతి ఇస్తామన్నారు.

అదుపుతప్పి జీపు బోల్తా



పల్టీ కొట్టిన జీపు

కన్నాయిగూడెం: పెళ్లికి వస్తున్న జీపు అదుపుతప్పి బోల్తా పడిన సంఘటన మండలంలో కంతనపల్లి మలపు వద్ద శుక్రవారం చోటు చోసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. మహదేవపుర్‌కు చెందిన పలువురు జీపులో కన్నాయిగూడెంలో పెళ్లి వేడుకలకు వస్తున్నారు. ఈ క్రమంలో కంతనపల్లి మలుపు అదుపుతప్పి పల్టీ కొట్టింది. అందులో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించినట్లు తెలిసింది.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి



మొగుళ్లపల్లి: విద్యుదాఘాతంతో ఎద్దు మృతి చెందిన సంఘటన మండలంలోని ఇస్సిపేట గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. ఇస్సిపేట గ్రామనికి చెందిన రైతు యార రాజిరెడ్డి తన వ్యవసాయ క్షేత్రంలో పత్తి దున్నుతున్న క్రమంలో ప్రమాదశాత్తు విద్యుత్ తీగ తగిలి ఎద్దు మృతి చెందింది. కరెంట్ తీగలు కిందికి ఉండడం వల్ల కరెంట్ షాక్‌తో ఎద్దు మృతి చెందినట్లు రైతు రాజిరెడ్డి తెలిపాడు. సుమారు ఎద్దు విలువ రూ.60 వేల వరకు ఉంటుందని, ప్రభుత్వమే తనను ఆదుకోవాలని కోరాడు.

సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని లింగాల గ్రామంలో నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం స్థలాన్ని పరిశీలించారు. మండల కేంద్రంలోని ఇటీవలన నిర్వహించిన విద్యుత్ వినయోగాదారుల ఫోరం కార్యక్రమంలో లింగాల గిరిజనులు సబ్‌స్టేషన్ నిర్మించాలని దరఖాస్తు చేసుకున్నారు. ఫోరం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యుత్‌శాఖ ఏడీఈ వేణుగోపాల్, సబ్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్, ఏఎల్ఎం శ్రీనివాస్‌లు గ్రామస్తులతో కలిసి సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. సబ్‌స్టేషన్ నిర్మాణంతో మారుమూల లింగాల గిరిజనుల విద్యుత్ సమస్య తీరనుంది.

ఎంఈఓను నియమించాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

వెంకటాపురం(కె): మండలంలో రెగ్యూలర్ ఎంఈఓను నియమించాలని గొండ్వానా సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు రేగ గణేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఆవరణంలో గొండ్వానా సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెగ్యూలర్ ఎంఈఓ లేకపోవటం వల్ల పాఠశాలలపై పర్యవేక్షణ లోపించి విద్యావ్యవస్థ కుంటుపడుతుందని అన్నారు. పాఠశాలలకు ఉపాధ్యాయులు సమయ పాలన పాటించడం లేదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన సక్రమంగా లేక అందరు ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైన అధికారులు మండలంలో రెగ్యూలర్ ఎంఈఓను నియమించి పాఠశాలలపై పర్యవేక్షణ పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల మహేష్, అట్టం మోహనరావు, పూనెం ప్రతాప్ తదితరులు ఉన్నారు.

అటెన్షన్ ప్లీజ్

ప్రమాదకరంగా గుంత



మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన వర్షపు వరదతో భారీ గుంత పడింది. ఎస్సీ కాలనీ సీసీ రోడ్డు నుంచి జాతీయ రహదారి వద్ద ఆనుకుని ఉన్న రోడ్డు పక్కన మట్టి వరద తాకిడికి కొట్టుకుపోయింది. ఈ రోడ్డు నుంచి నిత్యం ఎస్సీ కాలనీ ప్రజలు జాతీయ రహదారిపైకి రాకపోకలు సాగిస్తుంటారు. రాత్రి సమయంలో వాహనదారులు ఆదమరిచి వెళ్లినట్లయితే ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. – ఎస్ఎస్‌తాడ్వాయి

ప్రశ్నించాల్సిన అధికారి పేరు : కుమారస్వామి, ఎన్‌హెచ్‌డీఈ
ఫోన్‌నంబర్ : 90306 98868

కలప దుంగల స్వాధీనం



ఏటూరునాగారం: రేంజ్ కార్యాలయానికి తరలించిన ఎడ్లబండ్లు, కలప



కాటారం: పట్టుకున్న కలప దుంగలను చూపిస్తున్న అధికారులు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని ఓడవాడలో అక్రమంగా నిల్వ చేసిన కలపను శుక్రవారం అధికారులు స్వాధీనం చేసుకున్నారు. టేకు కలపను వేరే ప్రాంతానికి తరలించడానికి ఐదుఎడ్లబండ్లలో స్మగ్లర్లు సిద్ధం చేశారు. విషయం తెలుసుకున్న అటవీశాఖ రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి వెళ్లారు. అక్రమంగా రవాణా అవుతున్న టేకు కలప స్వాధీనం చేసుకొని ఐదు ఎడ్లబండ్లను రేంజ్ కార్యాలయానికి తరలించారు. స్వాధీనం చేసుకున్న కలప విలువ రూ.1.50లక్షలు ఉంటుందని రేంజర్ తెలిపారు. మండల కేంద్రానికి చెందిన కునారపు వినోద్, ఆకుల రమేశ్, కప్ప నాగార్జున, ఉట్నూరి జయన్న, మంచర్ల రంజిత్‌లపై కేసు నమోదు చేశామన్నారు. ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కాటారం: మహదేవపూర్ నుంచి భూపాలపల్లి వైపుగా కాటారం మండల కేంద్రం మీదుగా వాహనంలో అక్రమంగా తరలిస్తున్న కలప దుంగలను శుక్రవారం తెల్లవారుజామున అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. అక్రమంగా కలప దుంగలు తరలిస్తున్నారనే సమాచారం మేరకు కాటారం శివారులో మాటు వేసి పట్టుకున్నట్లు కాటారం రేంజర్ ఆసిఫ్ అలీ తెలిపారు. 8 దుంగలు పట్టుకున్నట్లు వీటి విలువ సుమారు రూ.లక్ష వరకు ఉంటుందని పేర్కొన్నారు. పట్టుకున్న దుంగలతో పాటు వాహనాన్ని సీజ్ చేసి మహదేవపూర్ కలప డిపోకు తరలించినట్లు తెలిపారు. అక్రమ కలప రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవని రేంజర్ హెచ్చరించారు. డిప్యూటీ రేంజర్ సురేందర్, ఎఫ్ఎస్ఓ చంద్రశేఖర్, ఎఫ్‌బీఓలు రాజ్‌కుమార్, అశోక్, బేస్ క్యాంప్ రాజు, అటవిశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందంజ



మాట్లాడుతున్న సంజీవరెడ్డి

మహాముత్తారం: ఇస్రో సైంటిస్టుల కృషితో చంద్రుడి దక్షిన ధ్రువంపై అడుగుపెట్టిన తొలిదేశంగా మన దేశం ఒక నూతన చరిత్రను సృష్టించిందని ములుగుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాశం సంజీవరెడ్డి అన్నారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. చంద్రుడిపై కాలుమోపిన నాలుగో దేశంగా మనదేశం తనకీర్తి ప్రతిష్టలను శక్తిసామర్థ్యాలను అంతర్జాతీయ స్థాయిలో గొప్పగా చాటిచెప్పినట్లు అయిందని అన్నారు. అదే ప్రతీ విద్యార్థి శాస్త్రావేతలుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం అనిల్‌నాయక్, చంద్రకళ, యాదగిరి, సుధాకర్‌రెడ్డి, విద్యార్థులు ఉన్నారు.